క్లుప్తంగా

కొనసాగుతున్న దీక్ష

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో రైల్వే అండర్ పాస్ పనులు పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం 21వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బడుగు జహంగీర్, అండర్‌పాస్ నిర్మాణ పోరాట కమిటీ కన్వీనర్ బందెల శుభాష్, పులిపలుపుల మహేష్, కటకం రాజు, తోట మల్లయ్య, శ్రీనివాస్, రమేష్, ఆంజనేయులు, కిషన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు అన్నారు. గురువారం మండలంలో చేపట్టిన ఇంటింటికీ సీపీఐ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, సీపీఐ మండల కార్యదర్శి జల్లి రాములు, సోలిపురం లింగారెడ్డి, జక్క దయాకర్‌రెడ్డి, దుంప పరుశరాములు పాల్గొన్నారు.

పంట రుణాలు మాఫీ చేయాలి

సంస్థాన్ నారాయణపురం : పంట రుణాలు మాఫీ చేయాలని సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సత్యం అన్నారు. గురువారం మండలంలోని గుడిమల్కాపురం, కోతులపురం గ్రామాల్లో ఇంటింటికీ సీపీఐ పాదయాత్ర నిర్వహించారు. గుడిమల్కాపురం గ్రామంలో సీపీఎం జిల్లా నాయకులు దోనూరి నర్సిరెడ్డి, మండల కార్యదర్శి యాదిరెడ్డి స్వాగతం పలికారు. పాదయాత్రలో బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ఎర్ర శశిధర్, సంజీవ, శ్రీనివాస్, వెంకటేశం పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

మోత్కూరు : ఈ నెల 14నుంచి కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు ముగిశాయి. వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన వారికి గురువారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం అధికారి సాయిదీపక్ , సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మోత్కూరు : మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డు, దత్తప్పగూడెం, అనాజిపురం, పాడిచేడు, ఖ్రాయపల్లి, ఆత్మకూరు (ఎం), రహీంఖాన్‌పేట గ్రామాల్లో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు కంచర్ల అశోక్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆ సంఘం కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, సోంమల్లు, లక్ష్మినర్సింహ్మారెడ్డి, సీఈఓ కె.వరలక్ష్మి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుడిమల్కాపురం, నారాయణపురం,జనగాం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ను శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభా కర్ రెడ్డిప్రారంభించనున్నట్లు పీఏసీఎస్‌చైర్మన్ జంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపా రు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే గొంగిడి సునీత ప్రారంభంచనున్నట్లు సింగిల్ విండో చైర్మన్ ఎం. మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

చౌటుప్పల్ : మండల పరిధిలోని మసీదుగూడెం గ్రామంలో రూ. 4.20లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాకిటి భూలక్ష్మమ్మభూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ బద్దం కొండల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కావ్య, తేలుకుంట్ల శ్రీధర్, శివారెడ్డి, బక్క పుష్పమ్మ, ఎడ్ల సబిత పాల్గొన్నారు.

నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

భువనగిరి : టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను గురువారం ఆ పార్టీ పట్టణ కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ గుప్త, దూసరి చంద్రశేఖర్ గౌడ్, బాలప్రభు, శ్రీనివాస్, విద్యాసాగర్, నర్సింహ, రాము, ఆంజనేయులు, సైదులు, నర్సింగ్‌రావు, స్వామి, పాండు పాల్గొన్నారు. సహృదయ అనాదవృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎలిమినేటి సుధాకర్‌రెడ్డి, రమేష్,కనకేష్, కొండల్, బీరప్ప, మణికంఠ పాల్గొన్నారు.

పోచంపల్లికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మంజూరు

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి పీఏసీఎస్‌కు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) బ్రాంచ్‌ను రిజర్వ్ బ్యాంకు మంజూరు చేసిందని పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన సేవలందిస్తూ లాభాల బాటలో నడుస్తున్న పీఏసీఎస్‌కు డీసీసీబీ మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చంద్రారెడ్డి, రాజమల్లేశ్, శ్రీనురెడ్డి, శేఖర్‌రెడ్డి, అలివేలుమంగ, చంద్రశేఖర్‌రెడ్డి, కిష్టమ్మ, సత్తయ్య పాల్గొన్నారు.

అద్దె భవనాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలు

- ఏడు పీహెచ్‌సీలకు రెండే పక్కా భవనాలు
- అద్దె భవనాలు, అంగన్‌వాడీ, పంచాయతీ కార్యాలయాల్లో కొనసాగుతున్న ఐదు సబ్‌సెంటర్లు
- ఇబ్బందులు పడుతున్న గర్భిణులు, బాలింతలు, రోగులు


అంగన్‌వాడీ కేంద్రంలో కొనసాగుతున్న లక్ష్మీతండా సబ్ సెంటర్


మైలారంలో పంచాయతీ భవనంలో కొనసాగుతున్న సబ్ సెంటర్

బొమ్మలరామారం : ఆరోగ్య ఉప కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని అద్దె భవనాల్లో, మరికొన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయతీ కార్యాలయాల్లో అరకొర వసతుల మధ్య కొనసాగుతున్నాయి. మండల కేంద్రంతో పాటు మర్యాల, జలాల్‌పూర్, మైలారం, రాంలింగంపల్లి, లక్ష్మీతండా, చీకటిమామిడి గ్రామాల్లో ఏడు ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి. ఇందులో మర్యాల, జలాల్‌పూర్ గ్రామాల్లో ఉన్న ఉన్న ఆరోగ్య ఉపకేంద్రాలకు మాత్రమే పక్కా భవనాలు ఉన్నాయి. మిగిలిన ఆరోగ్య ఉపకేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. దీంతో చికిత్స కోసం వచ్చే గర్భిణులు, బాలింతలు, రోగులు ఇబ్బందులు పడుతున్నారు.

అందని మెరుగైన వైద్య సేవలు

ఆరోగ్య ఉప కేంద్రాలకు పక్కా భవనాలు లేకపోవడంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదు. చీకటిమామిడి, రాంలింగంపల్లి, మైలారం, బొమ్మలరామారం సబ్ సెంటర్‌ను గ్రామ పంచాయతీ భవనాల్లో నిర్వహిస్తున్నారు. లక్ష్మీతండాలో భవన సదుపాయం లేక అంగన్‌వాడీ కేంద్రాన్ని ఉపయోగిస్తున్నారు. ప్రతి నెలా గర్భిణులు పరీక్షలు చేయించుకునేందుకు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించేందుకు వస్తుంటారు. అంతేగాక ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి వైద్య శిబిరాలు నిర్వహించడం, పల్స్ పోలియో తదితర కార్యక్రమాలను ఆరోగ్య ఉప కేంద్రాల్లో నిర్వహించాల్సి ఉంటుంది. అయితే అద్దెభవనాల్లోని పీహెచ్‌సీలో సరైన వసతులు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకు గదుల్లో ఆరోగ్య సంబంధిదిత అంశాలను పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందితో చర్చించేందుకు అవకాశం లేకుండా పోతుందని బాధితులు వాపోతున్నారు.

స్థల సేకరణలో జాప్యం

మండలంలో పక్కా భవనాలు లేని సబ్ సెంటర్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కాగా ఆయా గ్రామాల్లో 400 నుంచి 600 గజాల స్థలా న్ని కేటాయిస్తే సబ్ సెంటర్‌తో పాటు ఏఎన్ఎం క్వాటర్స్ సైతం నిర్మించనున్నారు. కానీ ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా స్థల సేకరణలో జాప్యం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామాల్లో పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పక్కా భవనాలు మంజూరు చేయాలి



ప్రజలకు ప్రభుత్వ వైద్యం మరింత చేరువకావడానికి ప్రతి సబ్ సెంటర్‌కు పక్కా భవనాలు మంజూరు చేయాలి. పక్కా భవనాలు లేకపోవడంతో వైద్య సిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అరకొర వసతులతో తప్పని సరి పరిస్థితులలో ప్రైవేటు ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రజా ప్రతినిధులు, అధికారులు పక్కా భవనాలు నిర్మించేందుకు చొరవ తీసుకోవాలి.

– సుర్వీ వెంకటేష్ గౌడ్, మైలారం

అధికారులకు నివేదిక అందజేశాం



ఆరోగ్య ఉప కేంద్రాలకు పక్కా భవనాల కోసం ఉన్నతాధికారులకు నివేదిక అందజేశాం. సబ్ సెంటర్లు గల గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు స్థల సేకరణ చేస్తే పక్కా భవనాలు నిర్మించొచ్చు. సబ్ సెంటర్‌కు ఒక్కో వైద్యాధికారి పోస్టు మంజూరు చేసే అవకాశం ఉంది. ప్రజలకు మెరుగైన వైద్య అందించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతున్నాం.

–శ్రావణ్ కుమార్, మండల వైద్యాధికారి

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : ఉప ఎన్నికల సమయంలో మునుగోడు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నేలపట్ల గ్రామం నుంచి వలిగొండ మండలం వర్కట్‌పల్లి గ్రామం వరకు రూ. 56లక్షలతో నిర్మించనున్న బీటీరోడ్డు నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో మూడున్నరేళ్లపాటు నిలిచిపోయిన అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ చౌట వేణుగోపాల్, ఎంపీటీసీ తడక పారిజాతమోహన్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, పర్వతాలు, నిరంజన్, ఉపసర్పంచ్ రంగం అంబాలు, మల్లయ్య, శ్రీనివాస్, ఆంజనేయులు, బాలరాజు, వెంకటేష్, రాములు పాల్గొన్నారు.

నియంతపాలనకు చరమగీతం పాడాలి

మోత్కూరు : రాష్ట్రంలో సాగుతున్న నియంతపాలనకు చరమగీతం పాడాలని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గడప గడపకు బీజేపీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం రాజ్యమేలుతుందన్నారు. కేంద్రంలో ప్రభుత్వం చేస్తున్న అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల కర పత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, రైల్వే బోర్డు మెంబర్ కె.నాగార్జున్ రెడ్డి, రాజు, గౌరు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సజ్జనం మనోహర్, ఆరె శ్రీనివాస్, మన్నె శ్రీనివాస్, రాము, అంజయ్య, మల్లేష్, మాసిరెడ్డి, తిరుమలేష్, ప్రశాంత్, ప్రకాష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి మహేందర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

రాజాపేట : మండల కేంద్రంలోని రేణికుంట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాన్ని డీసీసీబీ బ్రాంచ్‌గా ఏర్పాటు చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్‌నాయకులు గురువారం డీసీసీబీ చైర్మన్ మహేందర్ రెడ్డి చిత్రపటానికి స్థానిక నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సీఏసీఎస్ చైర్మన్ చితలపురి భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ బాలమణి యాదగిరిగౌడ్, రాజిరెడ్డి, భాస్కర్ గౌడ్, వెంకట్‌రాంరెడ్డి, తిరుమలేష్ పాల్గొన్నారు.

సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడిలో శుక్రవారం నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు శ్రీనివాసగౌడ్ కోరారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, సత్యనారాయణ పాల్గొన్నారు.

యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించాలి


యాదగిరిగుట్ట రూరల్ : నిరసన దీక్షకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట: యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించి కార్మికులను ఆదుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య డిమాండ్ చేశారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గురువారం పట్టణంలోని యాదవ్‌నగర్, గణేష్ నగర్, ప్రశాంత్‌నగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురం ముంపు బాధితులను ఆదుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న మండలంలోని లప్పానాయక్ తండావాసులను ప్రభుత్వం ఆదుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. రిజర్వాయర్ కట్టపైన తండా వాసులు చేపట్టిన నిరసన దీక్షకు గురువారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్ర బాధితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అధికారులు రిజర్వాయర్‌ల పనుల మీద చూపిస్తున్న చొరవ, నిర్వాసితులకు న్యాయం చేయడంలో చూపించడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షుడు కానుగు బాల్‌రాజ్ గౌడ్, సర్పంచ్ బుజ్జి శంకర్, ఉపసర్పంచ్ మంక్యానాయక్ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం


తుర్కపల్లి : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుశీలరవీందర్ నాయక్

భువనగిరి : మండలంలోని అనాజీపురంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువా రం ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రేమలత,ఎంపీటీసీ కల్పన, వైద్యారోగ్యశాఖ అధికారి యామిని. కాంచన, విజయ సురేష్, కస్తూరి, సబిత,సుగుణ, సాయిప్రసన్న, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర పరిశీలకరాలు డాక్టర్ స్వప్న పరిశీలించారు. కార్యక్రమంలో డాక్టర్లు కాంచన, సబిత, సుగుణ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని దాతర్‌పల్లి మధిర గ్రామమైన మైలార్ గడ్డ తండాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం సర్పంచ్ పుల్లయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి, సర్పంచ్ లతారాజేష్, వైద్యాధికారి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి మీనాపాండు, పీఏసీయస్ చైర్మన్ నర్సింహ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ నర్సిహులు, పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, సీహెచ్ఓ రాజయ్య, డాక్టర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీల బహూకరణ

భువనగిరిటౌన్ : పట్టణంలోని 27వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రానికి గురువారం హిరేకార్ లక్ష్మణ్‌జీ జ్ఞాపకార్థం హెచ్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు హిరేకార్ నాగరాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ కైరంకొండ వెంకటేశం, వి.కృష్ణ, శ్రీనివాస్, గుర్రాల శ్రీనివాస్, బాలయ్య, కళ్యాణ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న అంగన్‌వాడీ పిల్లలను ప్రైమరీ పాఠశాలకు వెళ్లడానికి టీసీలను ఇచ్చి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, సర్పంచ్ కుండె పద్మ, అంగన్‌వాడీ సూపర్ వైజర్ లక్ష్మీ, ప్రధానోపాధ్యాయులు రవిశంకర్, కుండె క్రాంతి, రవీందర్, బాల్‌రాజు, సరిత బాలమణి పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డు పూర్తి చేయాలని వినతి

వలిగొండ : మండలంలోని అరూర్ గ్రామ పరిధిలోని శ్రీ మత్స్యగిరి కాలనీవాసులు గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిశారు. మత్స్యగిరి కాలనీ నుంచి శ్రీ మత్స్యగిరి లక్ష్మీనర్సింహా స్వామి గుట్టపైకి అసంపూర్తిగా ఉన్న ఘాట్ రోడ్డును పూర్తి చేయాలని వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు అభినందన

భువనగిరి : మహాత్మాగాంధీ యూనివర్శిటీ ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థులను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ సీహెచ్ నవీన్, ఎల్మారెడ్డి, బాలేశ్వర్, బసవరాజు, సునీల్, శివ పాల్గొన్నారు.

వలిగొండ : మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన సెమిస్టర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల కేంద్రంలోని ప్రగతి డిగ్రీ కళాశాల విద్యార్థులను గురువారం కళాశాల యాజమాన్యం అభినందించి జ్ఞాపికలను అందజేశారు . ఈ కార్యక్రమంలో చైర్మన్ పెద్దిటి దామోదర్రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటరమణ, గడ్డమీది ధనుంజయ్య, గిరిబాబు, శ్రీశైలం, వెంకటేశం, గోపి, దయాకర్రెడ్డి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్ విధానంపై అవగాహన

మోటకొండూర్: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సిబ్బందికి గురువారం సీపీఆర్ విధానంపై వైద్యాధికారి విజయ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. గుండెపోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్, కానిస్టేబుల్స్ ప్రభాకర్ గౌడ్, మధుగౌడ్, వినోద్ ఉన్నారు.

వైఎస్సార్‌టీపీ నాయకుల సంబరాలు

భువనగిరి : వైఎస్సార్ తెలంగాణ పార్టీ భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అతహార్‌ను నియమించిన సందర్భంగా గురువారం ఆ పార్టీ నాయకులు బాణా సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వెంకటేష్‌గౌడ్, సాయినివాస్, అమేర్,రాకేష్, వాహెద్, శ్రీనివాస్, రమేష్ , శివశంకర్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాకలో ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్న శ్రీ కట్ట మైసమ్మ బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ ఎమ్మెల్యే పైళ్లశేఖర్ రెడ్డికి గురువారం ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఇందూరు విద్యా సంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లేష్, శంకర్, జాంగిర్,జంగం శంకరయ్య, నరసింహ పాల్గొన్నారు.

బస్సు సర్వీస్ రూట్ పరిశీలన

సంస్థాన్ నారాయణపురం: ఇబ్రహీంపట్నం నుంచి బండాలేమూరు మీదుగా నారాయణపురం వరకు వెళ్లే బస్సును చౌటుప్పల్ వరకు పొడగింపు చేయనున్న రూట్‌ను ఇబ్రహీంపట్నం డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు గురువారం పరిశీలించారు. గట్టుప్పల్‌లో నైట్ హాల్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని బండలేమూరు మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ప్రతిఒక్కరూ మత సామరస్యాన్ని పెంపొందించుకోవాలి



చౌటుప్పల్ : ఇఫ్తార్ విందులో ప్రార్థనలు చేస్తున్న ఆర్డీఓ, మున్సిపల్ చైర్మన్, తహసీల్దార్


భూదాన్‌పోచంపల్లి : ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ముస్లింలు, నాయకులు


మోత్కూరులో..

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ మత సామరస్యాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలో చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లోని ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కంచర్ల వెంకట ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, తహసీల్దార్‌లు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, డిప్యూటీ తహసీల్దార్ ఇబ్రహీం, కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, షాదీఖానా చైర్మన్ ఎండీ.ఖలీల్, నాయకులు ఎండీ.రహీం, అతహర్‌పాషా, వీరమళ్ల వెంకటేశం, సుర్వి యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణకేంద్రంలోని మదీనా మసీదులో గురువారం ప్రభుత్వం తరపున ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మసీదు ఇమామ్ అబ్దుర్ సమద్ ముఫ్తి, కోఆప్షన్‌సభ్యులు నుస్రత్ షరీఫ్, సయ్యద్ అజ్జు, మసీదు కమిటీ నాయకులు ఆరీఫుల్లా, రసూల్, జహంగీర్, జమీల్, అబ్దుల్ రహీం, నదీమ్, వహీద్, ఏజాస్, అబ్బాస్, ఫర్హాత్, కమాల్, సోహైల్, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడీబజార్ మసీదులో గురువారం రాత్రి ముస్లింలకు ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.మేఘారెడ్డి, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కల్యాణ్‌చక్రవర్తి, కుమారస్వామి, కోఆప్షన్ మెంబర్ గనగాని నర్సింహ, మజీద్, లక్ష్మీనర్సింహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, ఏఎస్ఓ కృష్ణ, రవి, రచ్చ ప్రభాకర్‌రెడ్డి, ముస్లింలు మున్నీర్, మహ్మద్, అహ్మద్, జాని, జహంగీర్, గుంషావలి, నయీం, ఆజీ, అబ్బాస్ పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


భూదాన్‌పోచంపల్లి : రంజాన్ కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి


భువనగిరి : రంజాన్ కానుకలను అందజేస్తున్న ఎంపీపీ నరాల నిర్మల

భూదాన్‌పోచంపల్లి : మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి తన సొంత నిధులతో అందజేసిన రంజాన్ కిట్లను 350 మంది ముస్లింలకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నుస్రత్‌షరీఫ్, సయ్యద్ అజ్జు, షేక్ అఫ్జల్, ఎండీ మక్బూల్, సయ్యద్ ఇబ్రహీం అలీ, ఆరీఫుల్లా, జహంగీర్, నదీమ్ పాల్గొన్నారు.

పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

భువనగిరి : మండలంలోని అనాజీపురం, నమాత్‌పల్లి, నాగిరెడ్డిపల్లి, బొల్లేపల్లి గ్రామాల్లో పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రమేష్, మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు కవిత రాఘవేంద్రరెడ్డి, ప్రేమలత, బుచ్చిరెడ్డి, పాండు, మధు, ర్యాకల శ్రీనివాస్, చంద్రకళ, అరవింద్, అశోక్, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు పాండు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలోని పలు వార్డులలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సొంత నిధులు నుంచి సమకూర్చిన రంజాన్ కానుకలను గురువారం స్థానిక నాయకులు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని ఈద్గా వద్ద జరిగే ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, రాజేందర్‌రెడ్డి, ఏవీ కిరణ్, రచ్చ శ్రీనివాస్, గోమారి సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

వలిగొండ : మండలంలోని కెర్చిపెల్లి గ్రామంలోని ముస్లింలకు గురువారం సర్పంచ్ మద్దెల మంజుల ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేసి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు కందాడి అమృత, దయ్యాల వెంకటేశం, రాము,సతిరెడ్డి వెంకటేశం, క్లెం సతిరెడ్డి, ఐలయ్య, సత్యరాములు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలకు బానిసలు కావొద్దు

రామన్నపేట : విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు బానిసలు కావొద్దని ఎస్ఐ ఎం.లక్ష్మయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులపై మీడియా ప్రభావం, ఆడపిల్లలపై అత్యాచారాలను అరికట్టే మార్గాలు అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాన్ని అందించొద్దని సూచించారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు, రక్షణచట్టాలపై అవగాహన కలిగి ఉండడంతోపాటు, గ్రామీణ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. మేకల జలేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కమల, బొడ్డుపల్లి వెంకటేశం, మేయిబోయిన మమత, శివ, మేడి మధుబాబు, మత్స్యగిరి, మనోహర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి: ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని మండల ప్రత్యేక అధికా, రి ఎస్సీ కార్పోరేషన్ పీడీ శ్యాంసుందర్, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో రైతు వేదికలో రెండో విడత గొర్రెల పెంపకం పై గొర్రెలు,మేకల కాపరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదేవి, పశువైద్యాధికారి శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ కరుణాకర్, ఏఈ జెస్సీ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీ పథకాన్ని విజయవంతంగా చేపట్టాలని ఎంపీడీఓ బండారు యాదగిరి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ పద్మావతి, వెటర్నరీ డాక్టర్‌లు గిరి, సంతోష్, ఏపీఓ బి. రమేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని గొర్రెలకాపరులకు గురువారం రెండో విడత గొర్రెల పంపిణీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, సర్పంచ్ చిట్టెడి జయమ్మ జనార్దన్ రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పశు వైద్యాధికారులు రాంమోహన్ రెడ్డి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామన్నపేట : మండల కేంద్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సుభాష్ సెంటర్‌లో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్‌రెడ్డి, మల్లేశం, ఎంపీపీ జ్యోతిబలరాం, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, జగన్మోహన్, గుత్తా నర్సింహారెడ్డి, మహేందర్‌రెడ్డి సర్పంచ్‌లు అప్పం లక్ష్మీనర్సు, మెట్టు మహేందర్‌రెడ్డి, ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఉప్పు ప్రకాష్, రేఖ యాదయ్య, స్వామి, పద్మ, సుజాత, రాణి, సిద్దమ్మ, ఎంపీటీసీలు సతీష్, గొరిగె నర్సింహ, సుధీర్‌బాబు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గుండాల : మండలంలోని సుద్దాల, వెల్మజాల గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, జెడ్పీటీసీ కోలుకొండ లక్ష్మి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ. ఖలీల్, సర్పంచ్‌లు గూడ ఉపేంద్ర, సంగి బాలకృష్ణ, పాండరి, సంగి వేణుగోపాల్, అవిలయ్య, భిక్షం, నగేష్, విద్యాసాగర్ రెడ్డి, అయిలయ్య, మధుసూదన్ గౌడ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని బద్దుతండ, బీల్యానాయక్‌తండా, మల్కాపూర్, మాధాపూర్, చిన్నలక్ష్మపూర్, నాగాయపల్లి, ధర్మారం, గొల్లగూడెం గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీకూనాయక్, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్సింహులు, మండల కోఆప్షన్ సభ్యుడు రహెమత్ షరీఫ్, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, పోషమణిపెంటయ్య, మీనాపాండు, మంగ్యానాయక్, సురేశ్ నాయక్, అమలబాలక్రిష్ణ, జ్యోతిభాస్కర్‌నాయక్, నాయకులు వెంకటేశం, క్రిష్ణ, మాధాపూర్ ఉపసర్పంచ్ సీతరాజు తదితరులు పాల్గొన్నారు.

జియో ట్యాగింగ్ నంబర్ ఇవ్వాలి

మోత్కూరు : అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి జియో ట్యాగ్ నంబర్ వేసి ప్రభుత్వ పథకాలు అందించాలని చేనేత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో గురువారం జరిగిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో నాయకులు జెల్ల నాందేవ్, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సత్యనారాయణ, చింతకింది సోమరాజు, జెల్ల వెంకటయ్య తదితరులు ఉన్నారు.